


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 20, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ.6/-



## తెలంగాణ బడ్జెట్

# రూ.3,04,965 కోట్లు

రూ. 3,04,965 కోట్లతో తెలంగాణ బడ్జెట్ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు. మూలధన వ్యయం రూ.36,504 కోట్లు. వ్యవసాయ శాఖ రూ.24,439 కోట్లు. పశు సంవర్ధకం రూ.1,674 కోట్లు. పౌరసరఫరాల శాఖ రూ.5,734 కోట్లు. విద్యా రంగం రూ.23,108 కోట్లు. కార్మిక శాఖ రూ.900 కోట్లు. పంచాయతీరాజ్ శాఖరూ.31,605 కోట్లు. మహిళా శిశు సంక్షేమ శాఖ రూ.2,862 కోట్లు. ఎస్సీ సంక్షేమం రూ. 40,232 కోట్లు. ఎస్టీ సంక్షేమం రూ.17,169 కోట్లు. బీసీ సంక్షేమం రూ. 11,405 కోట్లు. కేటాయించారు.

అక్షర విజేత, హైదరాబాద్:



వివరాలు 2లో..

## అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టాం

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల బడ్జెట్ అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని అన్నారు.బడ్జెట్‌లో విద్యార్థుల కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామని ఆయన తెలిపారు. ఎకరాకు రైతు

-మిగతా2లో




## 2025 ఫలితాలు విడుదల

అక్షర విజేత, హైదరాబాద్:

గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (GATE 2025) రిజల్ట్స్ విడుదలయ్యాయి. ఇవాళ మధ్యాహ్నం అధికారులు ఫలితాలను విడుదల చేశారు. పరీక్ష రాసిన అభ్యర్థులు ఈ వెబ్‌సైట్‌లో https://goaps.iitr.ac.in/login ఫలితాలు తెలుసుకోవచ్చు. GATE పరీక్షను ఐఐటీ రూర్కీ(IIT Roorkee) నిర్వహించిన సంగతి అందరికీ తెలిసిందే. దేశవ్యాప్తంగా మొత్తం 8.37 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. సుమారు 80శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. ఫిబ్రవరి 1, 2, 15, 16 తేదీల్లో పరీక్షలు నిర్వహించారు. స్కోరు కార్డులు మార్చి 28నుంచి మే 31వరకు డౌన్‌లోడ్ చేసుకునేందుకు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. డౌన్‌లోడ్ ఆలస్యం చేస్తే రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. ఎంటెక్(EMTech), పీహెచ్‌డీ() కోర్సుల్లో ప్రవేశాలకు ఈ GATE పరీక్షలు నిర్వహిస్తారనే సంగతి కూడా అందరికీ తెలిసిందే.



## తెలంగాణలో మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ సెంటర్..!

అక్షర విజేత, హైదరాబాద్:

అమెరికా మల్టీ నేషనల్ సంస్థ మెక్‌డొనాల్డ్స్ తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్స్ ఇండియా గ్లోబల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ ఇండియా ఆఫీసును 2,000 మంది ఉద్యోగులతో ప్రారంభించనుంది.కాగా, హైదరాబాద్‌లో గ్లోబల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి మెక్‌డొనాల్డ్స్ ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ ని తమ రాష్ట్రంలో స్థాపించడానికి

-మిగతా3లో

## రేపటి నుండి గద్దర్ అవార్డుల దరఖాస్తులు..

### 3 గంటల వరకే అప్లికేషన్లు




అక్షర విజేత, హైదరాబాద్:

గద్దర్ అవార్డుల దరఖాస్తులకు సంబంధించి తెలంగాణ ఫిల్మ్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రకటన విడుదల చేసింది. ఈ నెల 20న మధ్యాహ్నం 3 గంటల వరకే అప్లికేషన్లు అందుబాటులో ఉంటాయని, 22న మధ్యాహ్నం 3 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని వెల్లడించింది. ఫీచర్ ఫిల్మ్, డాక్యుమెంటరీ ఫిల్మ్, షార్ట్ ఫిల్మ్, బుక్స్- క్రిటిక్స్ విభాగాల్లో అప్లికేషన్లకు ఆహ్వానం కోరింది.

-మిగతా3లో



# తెలంగాణ బడ్జెట్ రూ.3,04,965 కోట్లు

- రూ.3.20 లక్షలతో తెలంగాణ బడ్జెట్
- తెలంగాణ బడ్జెట్‌కు మంత్రివర్గం ఆమోదం
- మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న భట్టి విక్రమార్క
- యువతకు ఈ బడ్జెట్‌లో ఎక్కువ కేటాయింపులు ఉండే ఛాన్స్
- తెలంగాణ సుస్థిర అభివృద్ధి కోసం పనిచేస్తున్నాం
- ప్రతి పౌరుడికి మెరుగైన వైద్యం కోసం చర్యలు తీసుకుంటున్నాం
- విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ముందుకెళ్తున్నాం
- రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తోంది
- నీకు కనిపించిన బలహీనులైన నిరుపేద ముఖాన్ని గుర్తు తెచ్చుకో..
- నువ్వు తీసుకున్న చర్య అతడికి ఉపయోగపడుతుందో లేదో అని నిన్ను నువ్వే ప్రశ్నించుకో అన్న మహాత్మా గాంధీ మాటలను గుర్తుచేసిన భట్టి విక్రమార్క
- గాంధీ మాటలను పాటిస్తూ ముందుకెళ్తున్నాం.
- ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా పనిచేస్తున్నామన్న భట్టి
- ప్రభుత్వం జవాబుదారీతనంతో పనిచేస్తుంది
- జోడు గుర్రాల తరహాలో సుపరిపాలన అందించడంలో సఫలీకృతమయ్యామని భావిస్తున్నాం
- తెలంగాణ ప్రజలు మాపై విశ్వాసంతో అధికారం అప్పగించారు
- తెలంగాణ ప్రజలు అప్పగించిన బాధ్యతను వ్యక్తిగత ప్రయోజనాల కోసం తాకట్టుపెట్టలేదు
- తెలంగాణ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం
- కొందరు ప్రభుత్వంపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు
- ప్రజలకు నిజం చెప్పకపోతే అవాస్తవాలను నిజాలని నమ్మే అవకాశం ఉంది

**తెలంగాణ వార్షిక బడ్జెట్ 2025-26కి కేబినెట్ ఆమోదం తెలపగా.. అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. కాగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇదే తొలి పూర్తిస్థాయి బడ్జెట్ కావడం విశేషం. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే ముఖ్యంగా, అంతఃకరణ శుద్ధితో ముందుకు వెలు న్నామని భట్టి తెలిపారు.**



### రూ.3,04,965 కోట్లతో తెలంగాణ బడ్జెట్ : భట్టి

2025–26 ఏడాదికి రూ.3,04,965 కోట్లతో బడ్జెట్‌ను సభకు సమర్పిస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా పేర్కొన్నారు.

### సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతున్నాం: భట్టి

'సంక్షేమం, అభివృద్ధి ఈ ప్రభుత్వానికి జోడు గుర్రాలు.. అంబేద్కర్ సూచించిన నైతిక విలువలు పాటిస్తూ ప్రజాపాలన సాగిస్తున్నాం. నిరాధార ఆరోపణలు చేయడమే కొందరు పనిగా పెట్టుకున్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే సవాళ్లను అదిగమించాం' అని అన్నారు.

### రైతు భరోసాకు రూ.18 వేల కోట్ల బడ్జెట్

డిప్యూటీ సీఎం శాసన సభలో రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు. 'రైతు భరోసాకు రూ.18000 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు తెలిపారు. సన్న వడ్లకు క్వింటాల్ కు రూ.500 బోనస్, 40 లక్షల ఎకరాల్లో సన్న వడ్లసాగు విస్తరణ. ధాన్యం కొనుగోలు కేంద్రాల సంఖ్య 8,332కు పెంపు, ఆయిల్ ఫామ్ సాగుకు టన్నుకు రూ.2000 అదనపు సబ్సిడీ, వడ్ల బోనస్ కింద రైతులకు రూ.1,206 కోట్లు చెల్లించినట్లు తెలిపారు.

### ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు: భట్టి

వైద్య కళాశాలలకు భారీగా నిధులు కేటాయించినట్లు భట్టి తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు చెప్పారు. కొత్తగా 1,835 వైద్య చికిత్సలు ఆరోగ్యశ్రీలో చేర్చినట్లు పేర్కొన్నారు. దీంతో 90 లక్షల పేద కుటుంబాలకు ఆరోగ్యశ్రీ లబ్ధి చేకూరుతుందని, ఆరోగ్యశ్రీ ప్యాకేజీల ఖర్చును 20 శాతం పెంచామని భట్టి తెలిపారు.

### ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా స్కూల్

ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. 'స్కూల్స్ లో ఐఐటీ–జేఈఈ, నీట్ కోచింగ్ తో పాటు ఉచిత వసతులు. గురుకులాల కోసం డైట్ ఛార్జీలు 40 శాతం కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంపు. విద్యార్థులకు ఉచితంగా సాయంత్రం స్నాక్స్ పథకం. 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కి రూ. 11,600 కోట్లు' కేటాయించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు భారీగా కేటాయింపుఆరు గ్యారంటీలలకు బడ్జెట్లో రూ.56,084 కోట్లని కేటాయించింది. రైతు భరోసాకు రూ.18 వేల కోట్లు, చేయూత పింఛన్లకు రూ.14,861 కోట్లు కేటాయించారు. ఇక ఇందిరమ్మ ఇళ్లకు రూ.12,571 కోట్లు, మహాలక్ష్మి (ఆర్టీసీ బస్సు)కి రూ.4,305 కోట్లు కేటాయింపులు చేశారు. గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్) రూ.2,080 కోట్లను కేటాయిస్తున్నట్లు మంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.

### ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు రూ.5,006 కోట్లు ఆదా

ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు రూ.5,006 కోట్లు ఆదా అయ్యిందని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఉచిత బస్సు సౌకర్యంతో ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 94 శాతానికి పెరిగిందన్నారు. 'సిలిండర్ల రాయితీ కింద రూ.433 కోట్లు చెల్లించాం. గృహజ్యోతి పథకం కోసం రూ.1,775 కోట్లు రాయితీ ఇచ్చాం. రూ.500కు గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 43 లక్షల కుటుంబాలకు, గృహజ్యోతి పథకం ద్వారా 50 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరింది' అని భట్టి తెలిపారు.

## శాఖల వారీగా కేటాయింపులు ఇలా ఉన్నాయి

- పంచాయతీరాజ్ శాఖ- రూ.31,605 కోట్లు
- వ్యవసాయశాఖ- రూ.24,439 కోట్లు
- విద్యాశాఖ- రూ.23,108కోట్లు
- మహిళా శిశుసంక్షేమశాఖ- రూ.2,862 కోట్లు
- పశు సంవర్ధకశాఖ- రూ.1,674 కోట్లు
- పౌరసరఫరాల శాఖ- రూ.5,734కోట్లు
- కార్మికశాఖ- రూ.900 కోట్లు
- ఎస్సీ సంక్షేమం: రూ40,232 కోట్లు
- ఎస్టీ సంక్షేమం- రూ.17,169 కోట్లు
- బీసీ సంక్షేమం- 11,405 కోట్లు
- చేనేత రంగానికి- రూ.371 కోట్లు
- మైనార్టీ సంక్షేమశాఖ- రూ.3,591 కోట్లు
- పరిశ్రమలశాఖ- రూ.3,527 కోట్లు
- ఐటీ రంగం- రూ.774 కోట్లు
- విద్యుత్ రంగం- రూ.21,221 కోట్లు
- వైద్య రంగం- రూ.12,393 కోట్లు
- పురపాలక రంగం- రూ.17,677 కోట్లు
- నీటి పారుదలశాఖ- రూ.23,373 కోట్లు
- రోడ్లు, భవనాల శాఖ- రూ.5,907 కోట్లు
- పర్యాటక రంగం- రూ.775 కోట్లు
- క్రీడలు- రూ.465 కోట్లు
- అటవీ, పర్యావరణం- రూ.1,023 కోట్లు
- దేవాదాయశాఖ- రూ.190 కోట్లు

## అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టాం

భరోసా రూ. 12 వేలు, రైతు కూలీలకు ఇందిరమ్మ రైతు భరోసా కింద రూ. 12 వేలు, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సుమారు 57 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. త్వరలో గ్రూపు–1, గ్రూపు–2, గ్రూపు–3 అభ్యర్థులకు నియామక పత్రాలు ఇస్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నామని ఆయన వివరించారు. యువ వికాసం పథకం కింద లబ్ధిదారులకు రూ. 4 లక్షల ఆర్థిక సాయం చేయబోతున్నట్లు వెల్లడించారు. ఈ కేంద్రాల్లో విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి ఏడాది రెండు చీరలు ఇస్తామని తెలిపారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాలను ప్రభుత్వం ఆదుకుంటోందని ఆయన వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధితో ముందుకు సాగుతున్నామని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక వ్యవస్థ భ్రష్టు పట్టిందని విమర్శించారు.

### చేయూత పెన్షనర్లకు గుడ్ న్యూస్.. బడ్జెట్‌లో రూ.14,861 కోట్లు కేటాయింపు

ఆరు గ్యారంటీలకు రూ.56,084 కోట్లు కేటాయింపులు చేసినట్లు మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. చేయూత పింఛన్లకు రూ.14,861 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీకి రూ.1,143 కోట్లు, గ్యాస్ సిలిండర్ రాయితీ కోసం రూ.723 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు రూ.600 కోట్లు, విద్యుత్ రాయితీ కోసం రూ.11,500 కోట్లు, రాజీవ్ యువ వికాసం కోసం రూ.6 వేల కోట్లు కేటాయించినట్లు భట్టి తెలిపారు.

### ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు రూ.11,600కోట్లు

తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి రూ.11,600కోట్లు కేటాయించామని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను మొదటి విడతలో నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేస్తామని, ఆ స్కూల్స్‌లో ఐఐటీ–జేఈఈ, నీట్ కోచింగ్‌తో పాటు ఉచిత వసతులు కల్పిస్తామని అన్నారు. గురుకులాల కోసం డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచమని వెల్లడించారు.

### డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు.. రూ.1,511 కోట్లు

డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క్ అసెంబ్లీలో ప్రకటించారు. రూ.1,511కోట్లు, ఫండ్స్ రూ. 3, 300 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. డ్వాక్రా సంఘాల మహిళలందరికీ ఉపాధితో పాటు ఆర్థికంగా బలోపేతం అయ్యే కార్యక్రమాలకు ప్రభుత్వం ఊతమిస్తోందన్నారు.

### తెలంగాణ రైజింగ్ 2050 ప్రణాళికతో పాలన సాగిస్తున్నాం

తెలంగాణ రైజింగ్ 2050 ప్రణాళికతో పాలన సాగిస్తున్నామని మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు మాస్టర్ ప్లాన్ తయారీ చేశామన్నారు. 'రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ చేశామని, చైనా ప్లస్ వన్ వ్యూహంతో రాష్ట్రాన్ని గ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం' అని భట్టి తెలిపారు.

### నిరుద్యోగులకు భారీ గుడ్ న్యూస్

రేవంత్ సర్కార్ నిరుద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. త్వరలోనే వివిధ నోటిఫికేషన్ల ద్వారా 57,946 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టనుంది. ముచ్చర్లలో యంగ్ ఇండియా టెక్నికల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనుంది. అదేవిధంగా 200 ఎకరాల్లో %ూ×% సిటీ, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకానికి రూ. 6,000 కోట్లు కేటాయించింది. రంగంలో విద్యార్థులకు ప్రత్యేక కోర్సులను అమలు చేయనుంది.

## రేపటి నుండి గద్దర్ అవార్డుల దరఖాస్తులు..

"ది మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్" పేరిట చెక్/డీడీ ద్వారా రుసుం చెల్లించాలని పేర్కొంది. ఎంట్రీ, అప్లికేషన్ రుసుం వివరాలివే..

ఫీచర్ ఫిల్మ్ ఎంట్రీ ఫీజు: రూ.11,800 (జీఎస్టీతో కలిపి)
డాక్యుమెంటరీ, షార్ట్ ఫిల్మ్స్: రూ. 3,540 (జీఎస్టీతో కలిపి)
బుక్స్ అండ్ క్రిటిక్స్: రూ. 2,360 (జీఎస్టీతో కలిపి)
అన్ని విభాగాల్లో అప్లికేషన్లకు రుసుం: రూ. 5,900 (జీఎస్టీతో కలిపి)

## తెలంగాణలో మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ సెంటర్.. !

పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న తరుణంలో, మెక్‌డొనాల్డ్స్ తన పెట్టుబడులకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకోవడం పట్ల తాను గర్వపడుతున్నానని ముఖ్యమంత్రి అన్నారు.ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం అసెంబ్లీ ఛాంబర్‌లో మెక్‌డొనాల్డ్స్ చైర్మన్ మరియు %జజుూ% క్రిస్ కెంప్కెజెన్స్కి, కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. గ్లోబల్ సెంటర్ స్థాపనకు ప్రభుత్వం తరపున పూర్తి మద్దతు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, మెక్‌డొనాల్డ్స్ తన ప్రపంచ కార్యాలయాన్ని స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో పెట్టుబడి ఒప్పందంపై సంతకం చేసింది.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు. మెక్‌డొనాల్డ్స్ ప్రతినిధుల బృందంలో సీఈవో తో పాటు గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు స్కై ఆండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బ్యానర్, గ్లోబల్ ఇండయా హెడ్ దేశాంత కైలా చర్చల్లో ఉన్నారు.

## ఎస్ఎస్‌సి79 పరీక్షల కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్- 2023 సెక్షన్ అమలు

అక్షర విజేత సిద్ధిపేట



సిద్ధిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ,ఐపీఎస్., అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ 21 తారీకు-03 నేల-2025 నుండి 04 తారీకు- 04 నెల -2025 వరకు ఎస్ ఎస్ సి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సిద్ధిపేట్ జిల్లాలో వున్న 79 పరీక్ష కేంద్రల వద్ద 163, బి ఎన్ ఎస్ ఎస్, సెక్షన్ విదించనైనది, 21 తారీకు-03 నేల-2025 నుండి 04 తారీకు-04 నేల-2025 వరకు ఉదయం 7 : 00 నుండి మధ్యాహ్నం 3:00 గం: వరకు అమల్లో ఉంటుంది. మరియు పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువ మంది కానీ ప్రజలు గుమికూడా వద్దు పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరీక్షల సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, మరియు పోలీస్ స్టేషన్లో నుండి పరిక్ష పత్ర పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో కానిస్టేబుల్ తప్పనిసరిగా ఎస్కార్ట్ వుండాలని, పరిక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవినీతి రగడ




అక్షర విజేత సిద్ధిపేట

ఎన్ ఎస్ యు ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అజ్మత్ పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వం నుంచి వచ్చిన డబ్బులు కొందరు దోచుకున్నారని మండిపడ్డారు.విద్యార్థులకు చదువు చెప్పాల్సింది పోయి ప్రభుత్వం నుంచి వచ్చిన డెవలప్మెంట్ ఫండ్స్ కూడా తమ జేబులో వేసుకున్నారని అన్నారు. త్వరలో దానిని పూర్తి ఆధారాలతో బయటపెట్టి ఎవరైతే అవినీతి పాల్పడ్డారో తక్షణమే మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వారిని సస్పెండ్ చేయడం జరుగుతుంది అని అన్నారు. మొన్నటికీ మొన్న కళాశాలపై ఆర్టిఏ వేయడం జరిగింది. ఆ ఇన్ఫర్మేషన్ వచ్చిన తర్వాత ఎవరైతే అవినీతి పాల్పడ్డారో వాళ్ల చిట్టా తమ దగ్గర ఉంది అని అన్నారు.

ఎవరి డబ్బు ఎవరిఅవసరాల కోసం వాడుకున్నారో తక్షణమే బహిరంగంగా వచ్చి చెప్పాలి అని అన్నారు.అదేవిధంగా కొందరు లెక్చరర్లు సరైన సమయానికి కళాశాలకి రావడం లేదు అని అన్నారు. రేపటి నుండి ఎన్ ఎస్ యు ఐ కళాశాలపై దృష్టి పెడుతుంది అని అన్నారు.ప్రతి డిపార్ట్మెంట్ కి వెళ్లి ఎవరివైతే సరైన సమయానికి కళాశాలకి రాకుండా ఉంటారో ఆ కుర్చీని తక్షణమే కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తాం అని అన్నారు. కళాశాలలో కొందరు అధికారులు తమకు తామే పెద్ద అని వ్యవహరిస్తున్నారు వారి పైన కూడా జిల్లా మంత్రి కి ఫిర్యాదు చేస్తామని అన్నారు. విద్యార్థులకి సకాలంలో రిజల్ట్స్ ఇవ్వాలని అన్నారు.కళాశాలలో కనీసం శుభ్రత పాటించడం లేదు అని అన్నారు.

సిద్దిపేట, ఎన్ ఎస్ యు ఐ, ఆధ్వర్యంలో కళాశాలలో ఏ క్షణమైన తనిఖీ చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు వహాబ్, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు సలీం ,ఎన్ ఎస్ యు ఐ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మత్ అలీ ,ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు సాయి ప్రతాప్,ఎన్ఎస్ యు ఐ నాయకులు నవాజ్ ,షాహిద్, రహీం ,తదితరులు పాల్గొన్నారు

# పరీక్షలు భయం లేకుండా రాయండి



### మండల విద్యాధికారి నిజాముద్దీన్



అక్షర విజేత కృష్ణ

పదో తరగతి పరీక్షలను విద్యార్థులు భయం లేకుండా రాయాలని మండల విద్యాధికారి నిజాముద్దీన్ విద్యార్థులను కోరారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడేబల్లూరులో జిహెచ్ఎం గణేష్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలను విద్యార్థులు భయం లేకుండా రాయాలని ఇష్టపడి చదివి మంచి ఫలితాలు పొందాలని విద్యార్థులను కోరారు. పదవ తరగతి తర్వాత విద్యార్థులు ఇంటర్ స్థాయిలో మంచి కోర్సులు తీసుకొని భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులు ఆడపిల్లలు పదవ తరగతి తోనే చదువు ఆపకుండా ఇంటర్లో జాయిన్ చేయించే బాధ్యతను తీసుకోవాలన్నారు. అనంతరం తొమ్మిదవ తరగతి విద్యార్థులచే పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మాజీ ఎంపిటిసి వెంకటేష్ మాజీ ఉపసర్పంచ్ హుసేనప్ప, ఉపాధ్యాయులు తిరుమల రావు, అర్జున్, రాజన్న,చంద్రశేఖర్, శ్రీనివాసులు, రవి, అనిల్, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం రామకృష్ణ,నర్మద,ఆనంద, భాగ్యమ్మ, లక్ష్మి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్ సూర్యరాజు చేతుల మీదుగా హాల్ టికెట్లు, ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులపంపిణీ






అక్షర విజేత గజ్వేల్ :

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలకేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 21 మార్చి నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాల స్ఫూర్తి ప్రదాత లయన్ సూర్యరాజు చేతుల మీదుగా హాల్ టికెట్స్ ఎగ్జామ్ పాడ్స్ పెన్నులు పంపిణీ చేయడం జరిగింది . పంపిణీకి ముందు పాఠశాల ఆవరణలో నెలకొల్పిన సరస్వతి మాత పూజ లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్ సూర్య రాజు మాట్లాడుతూ విద్యార్థులందరూ పదో తరగతి పరీక్షల్లో విజయం సాధించి వారి ఉన్నత విద్యను కొనసాగించాలని భవిష్యత్తులో వారికి తన తోడ్పాటును అందిస్తానని తెలియజేశారు. పదవతరగతి పూర్తయిన తర్వాత ట్రిబుల్ ఐటీ, పాలిటెక్నిక్ ,ఐటిఐ లాంటి సాంకేతిక శిక్షణ కళాశాలలో చేరాలని నైపుణ్యాలను అభ్యసించాలని కోరారు. హైదరాబాదులో గల తన కంపెనీలో విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్న్షిప్ అవకాశం కలిగిస్తారని తెలియజేశారు. పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులందరికీ భవిష్యత్తు చదువులకు అవసరమైన నగదు బహుమతులను అందజేస్తానని హామీ ఇస్తూ పదవ తరగతి పరీక్షలు బాగా రాసేలా ప్రేరణాత్మకమైన సూచనలు చేశారు. ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు నైతిక ప్రవర్తనతో భవిష్యత్తు జీవితంలో గొప్పవాళ్ళు కావాలని సూచించారు. పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు ,మర్కూక్ మండల పిఆర్టి అధ్యక్షులు రేబల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎలాంటి ఆందోళన చెందకుండా పరీక్ష సమయంలో మూడు గంటలు చక్కగా ప్రజెంట్ చేయాలని , పరీక్షలు జరిగే రోజుల్లో బైకు నడపకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షల్లో విజయం సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశం ఉపాధ్యాయులు లయన్ రమణారావు,వందన,భూజాత పద్మా రెడ్డి నరహరి ప్రసాద్ నాగేశ్వరరావు గణేష్ సిద్దయ్య కృష్ణ స్వామి బుచ్చయ్య ఫౌసియా,కవిత శ్రీలత మునీర్ పాల్గొని విద్యార్థులందరూ పరీక్షలు బాగా రాయాలని ఆల్ ద బెస్ట్ తెలియజేశారు.

# రైతులకు శాపంగా మారిన సీఎం రేవంత్ రెడ్డి

**రైతుల నుండి పొద్దు తిరుగుడు పంట పూర్తిగా ప్రభుత్వ కొనుగోలు చేయాలి**
**జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు**

అక్షర విజేత సిద్ధిపేట

తెలంగాణ రైతుల పాలిట రేవంత్ రెడ్డి శాపంగా మారాడని గద్దెనెక్కి అనేక ఆంక్షలు విధిస్తున్నాడని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు.బుధవారం రోజు మండల కేంద్రంలోని సన్నవర్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో కలిసి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులను నమ్మబలికిన రేవంత్ రెడ్డి ఈనాడు రైతులకు శాపంగా మారారని రైతులు పండించిన పొద్దు తిరుగుడు ఎత్తులను ఎకరాకు 6 కింటలు మాత్రమే కొనుగోలు చేస్తామని ఆంక్షలు విధించడం సరైన పద్ధతి కాదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 60 సంకల్పం తో మాజీమంత్రి హరీష్ రావు వ్యాయాప్రయాసాలకోర్చి రెయిన్బోలు కష్టించి తెలంగాణ రైతుల కుటుంబాలలో సంతోషాన్ని చూడాలని కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రైతులకు నీళ్ళు అందిస్తే ఇప్పుడిప్పుడే రైతులు పంటలు సమృద్ధిగా పండిస్తూ ఉన్న అప్పులను తీర్చాలని చూస్తాన్న సమయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆంక్షలు విధించి.

పొద్దుతిరుగుడు పంటను ఆరు కింటలు మాత్రమే కొనుగోలు చేస్తామని ఆంక్షలు పెట్టడం ఇది రైతుల నడ్డి విరవడమేనని ఆయనమండిపడ్డారు. రేవంత్ రెడ్డి తక్షణమే రైతులు పండించిన పూర్తి పోద్దు తిరుగు పంటను కొనుగోలు చేయకుంటే మాజీమంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో రైతులందరి పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో రైతులు రెడ్డి రాజిరెడ్డి, ఏదుల చంద్రారెడ్డి, రెడ్డి మహేందర్ రెడ్డి, యాట రాజేష్, మల్లయ్య, బాలరాజ్, రమేష్ తదిత రైతులు ఉన్నారు.



# మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం వద్ద బిజెపి నాయకుల వినూత్న నిరసన

**కెసిఆర్ ఎమ్మెల్యే కు రాజీనామా చేయాలి అంటూ నినాదాలు**
**ఇటు గజ్వేల్ కి అసెంబ్లీకి వెళ్ళనిఎమ్మెల్యే కేసీఆర్ మాకొద్దు**
**బీజేపీ రాష్ట్ర నాయకులు జస్వంత్ రెడ్డి**
**బీజేపీ నాయకులు బండారి మహేష్**





అక్షర విజేత గజ్వేల్ :

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు జస్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు బండారి మహేష్ అధ్యక్షతన గజ్వేల్ పట్టణ కేంద్రంలో గల మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం వద్ద బిజెపి నాయకుల వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు జస్వంత్ రెడ్డి నియోజకవర్గ నాయకులు బండారు మహేష్ మాట్లాడుతూ

నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదంతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం పాలించినటువంటి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నీళ్లు నిధులు తన ఫామ్ హౌస్ కి మళ్లించి నియామకాలు తన కుటుంబ సభ్యులకు ఇప్పించుకుని అధికారం కోల్పోగానే నమ్ముకున్న ప్రజలను నట్టేట ముంచి కెసిఆర్ మాత్రం తన ఫామ్ హౌస్ లో ప్రశాంతమైనటువంటి జీవితాన్ని గడుపుతున్నాడని అన్నారు. రాష్ట్రంలో ఉన్న 119 నియోజకవర్గాల్లో అనాధ నియోజకవర్గం ఏదైనా ఉందా అంటే అది మా గజ్వేల్ నియోజకవర్గం మాత్రమే అన్నారు. కెసిఆర్ గజ్వేల్ మొదటి మా ఎమ్మెల్యేనే కదా రాష్ట్రానికి ముఖ్యమంత్రి అని గర్వంగా ఫీల్ అయ్యాము. రెండోసారి ఐదేళ్లలో అభివృద్ధి చేయలేకపోయాడు వస్తాడు అభివృద్ధి చేస్తాడు గజ్వేల్ ప్రజల కాళ్లకు ముల్లు గుచ్చితే తన పన్నుతో తీస్తాడు అని భ్రమపడ్డాము. ముచ్చటగా మూడోసారి కెసిఆర్ తన కార్యకర్తలతో పదేళ్లలో గజ్వేల్ కి రాలేకపోయినా ఇకనుండి నెలకొక రోజైనా గజ్వేల్ కి వస్తా గజ్వేల్ లోనే ఉంటా మీ సమస్యలు పరిష్కరిస్తా అని మాయ మాటలు చెబితే రాష్ట్ర ప్రజలంతా ఛీకొట్టిన అహంకారం దింపిన గజ్వేల్ ప్రజలు మాత్రం గుండెల్లో పెట్టుకొని మూడోసారి అధికారం ఇవ్వడం జరిగింది. అప్పుడంటే ముఖ్యమంత్రి కాబట్టి తెలంగాణను బంగారు తెలంగాణ రాష్ట్రంగా మార్చే పనిలో ఉన్నాడు కాబట్టి సమయం దొరకలేదు అనుకున్నాం కానీ ఇప్పుడు గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యేనే కదా మరి ఇప్పుడు ఏమైంది కేసీఆర్ గజ్వేల్ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి 15 నెలలు కావస్తున్నా ఇంతవరకు గజ్వేల్ వైపు తిరిగి చూసిన దాఖలాలు లేవన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ఉండి అసెంబ్లీలో సైతం మా గొంతు గా మా సమస్యలు వినిపించలేదు ఇటు గజ్వేల్ కి రావు అటు అసెంబ్లీకి పోవు నీవల్ల ఏమి ఉపయోగం దొర అని ప్రశ్నించారు. మా నియోజకవర్గంలో సమస్య వస్తే ఎక్కడికి వెళ్లాలో ఎవరిని కలవాలో తెలియని పరిస్థితిలో గజ్వేల్ ప్రజలు ఉన్నారుఅని అన్నారు. గజ్వేల్ లో ఏడ ఏసిన గొంగడి అక్కడే ఉందన్నారు. ఇంకా పెండింగ్ లోనే మల్లన్న సాగర్ బతుకులు ఉన్నాయన్నారు. ఇలా అనేక సమస్యలు గజ్వేల్ లో ఉన్నాయి కాబట్టి అందుకే ఎమ్మెల్యే అయినటువంటి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గజ్వేల్ కి రావాలని గజ్వేల్ ప్రజల సమస్యలు పట్టించుకోవాలని డిమాండ్ చేస్తూ సమస్యలను పరిష్కరించకపోతే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్ వెంకటరెడ్డి దేవేందర్ జిల్లా నాయకులు కోదండమ్ శ్రీనివాస్ రెడ్డి పెంద్యాల శ్రీనివాస్ వెంకట్రాంరెడ్డి సుమతి నాయకులు ఐల మహేందర్ పంజాల వెంకటేష్ గౌడ్ బారు అరవిందు యువ మోర్చా నాయకులు కరుణాకర్ కొన్నే రాజశేఖర్ రెడ్డి రంగంపేట లక్ష్మణ్ కోమటిబండ నవీన్ స్వామి రమేష్ మహిళా మోర్చా నాయకులు నీరజ మమత భక్తమాల స్వరాజ్యలక్ష్మి నాయకులు కార్యకర్తలుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేసిన సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ

**నిరుపేదల కు సంజీవిని లాంటిది ముఖ్యమంత్రి సహాయ నిధి పూజల హరికృష్ణ**
**నిరుపేదల నిధి ముఖ్యమంత్రి సహాయ నిది**
**కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల ప్రభుత్వం**



అక్షర విజేత సిద్ధిపేట

బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సిద్దిపేట రూరల్ మండలం చిన్న గుండావెల్లి గ్రామానికి చెందిన ఇద్దరి కి గద్దల బాబు తండ్రి రామయ్య .60,000 ,సిఎంఆర్ఎఫ్, చెక్కును మరియు రాజశేఖర్ ఎస్ /ఓ నాగయ్య కు 35000రూపాయల సీఎంర్ఫ్ చెక్కులను అందజేసిన సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ. ఈ సందర్భంగా హరి కృష్ణ మాట్లాడుతూ అనారోగ్యం తో భాధపడుతున్న భాదితుల కు సకాలంలో ఇంచార్జి కొందాసురేఖ సహకారం తో సీఎంఆర్ ఫ్ చెక్కులు మంజూరు చేసి వారి కుటుంబాలకు కు సకాలంలో చెక్కులు అందించి వారి కటుంబాలకు భరోసా కల్పించి వారి కుటుంబాలని ఆదుకొంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వంఎల్లప్పుడూ ప్రజల కొసం పని చేస్తుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,సిద్దిపేట రూరల్ మండల నాయకులు కిసాన్ సెల్ నాయకులు మహిపాల్ రెడ్డి,పోలీస్ జనార్దన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు,

# 'బట్టి"బడ్జెట్ సబ్బండ వర్గాలను నిరాశపరిచింది

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

బట్టి " బడ్జెట్ సబ్బండ వర్గాలను నిరాశపరిచిందని నిజాబాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ విమర్శించారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి సంబందించి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను ఉద్దేశించి ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ తెలంగాణ సబ్బండా వర్గాలను మోసం చేసే విదంగా అన్ని వర్గాల ప్రజల ఆశలను నిరాశలుగా మర్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకే కులానికో కార్పొరేషన్ ఏర్పాటు చేసారు తప్పితే వాటి అభివృద్ధికి గత బడ్జెట్ లో కానీ ప్రస్తుత బడ్జెట్ లో కానీ చిల్లి గవ్వ కూడా కేటాయింపులు జరపకుండా మోసపూరితంగా వ్యవహరించిందని ఆరోపించారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం అసువులు బాసిన అమరుల కుటుంబాలకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చేయి చూపెట్టిందని మండిపడ్డారు. అమరుల కుటుంబాలకు 25 వేలు, ఉద్యోగం, ఇళ్ళ ఊసే బడ్జెట్ లో లేదని అన్నారు. ఐటీ అభివృద్ధికి కేవలం 774 కోట్లు, కానీ మైనార్టీల సంక్షేమానికి 3,591 కోట్లు అభివృద్ధికి బదులుగా మతపరమైన మోజుకే కాంగ్రెస్ ప్రాధాన్యత ఇస్తూ యువత భవిష్యత్తుతో ఆటలు ఆడుతుందని మండిపడ్డారు. బీసీ సంకేమానికి లక్ష కోట్లు అని ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టిన కాంగ్రెస్ పార్టీ గత బడ్జెట్ లో 9200 కోట్ల కేటాయించగా ప్రస్తుత బడ్జెట్ లో కేవలం 11 ,400 కోట్లు మాత్రమే కేటాయించారని, ఇక బీసీ అభివృద్ధికి తక్కువ నిధులు కేటాయింపులు చేయడమంటే వారిని అణగదొక్కే ప్రయత్నమే చేస్తోందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నాం అదనంగా సౌకర్యాలు కల్పిస్తున్నాం అని బడ్జెట్ లో గొప్పలు పలికారని, వాస్తవం ఏమిటంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దాదాపు 900 మంది విద్యార్థులు నాసిరకం భోజనం తిని అస్వస్థతకు గురి అయ్యారని మండిపడ్డారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం అని బట్టి విక్రమార్క అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్దాలు చెప్పారని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఎంత మంది రైతు కూలీలకు 12 వేలు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. మహిళలకు నెలకు 2500, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని, అలాగే నిరుద్యోగులకు 4 వేల భృతి సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఊదరగొట్టిన కాంగ్రెస్ అదికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినా వాటి ఊసే లేదని ఎమ్మెల్యే విమర్శించారు.



# ఉప్పరపల్లిలో యాక్సిడెంట్.. యువ డాక్టర్ దుర్మరణం

**ముందు వెళ్తున్న టు వీలర్ ని డి కొట్టిన ఫైర్ ఇంజన్ వాహనం**
**టూ వీలర్ పై వెళ్తున్న లేడీ డాక్టర్ అక్కడికక్కడే మృతి.. మరొక డాక్టర్ కి సీరియస్**





అక్షర విజేత రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఉప్పర్ పల్లి లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ద్విచక్ర వాహనంపై వెళు_న్న యువతిని ఫైర్ ఇంజిన్ వెనుక నుంచి వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యువతి అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యింది. ఈ ఘటన రాజేంద్రనగర్ ఉప్పర్‌పల్లి పిల్లర్ నంబర్ 166 వద్ద బుధవారం ఉదయం సంభవించింది. ఫైర్ ఇంజిన్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే అదుపుతప్పి స్కూటీని ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ఘటనలో విధులకు హాజరయ్యేందుకు వెళుతున్న డాక్టర్ సోహా ఫాతిమా అక్కడికక్కడే మృతి చెందగా.. మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ఆస్పత్రికి తరలించి గాయాలపాలైన వారికి చికిత్స అందిస్తున్నారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు ఈ మేరకు పోలీసులు కేసు ఫైల్ చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

-తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్



అక్షర విజేత గజ్వేల్ :

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన జుట్టు లక్ష్మయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ బుధవారం రోజు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్,జుట్టు సుధాకర్,అంబదాస్ గౌడ్,బోయిని మల్లేష్,మ్యాకల శ్రీనివాస్,అంజి,బాలస్వామిలతో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు.

# పదవతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను అందజేసిన సంతోష్ రెడ్డి




అక్షరవిజేత,పాపన్నపేట

పాపన్నపేట మండలం పోడిచన్‌పల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు యూత్ లీడర్ నారని సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారని సంతోష్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యే భవిష్యత్తును తీర్చిదిద్దుతుందని, కృషి, పట్టుదల, నేర్చుకునే తత్వం ఉంటే ఏ లక్ష్యమైనా సాధించగలం అంటూ విద్యార్థులను సంతోష్ రెడ్డి ప్రోత్సహిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు రుక్మా రెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అత్యవసర సమయంలో రక్త దానం చేసి మానవత్వాన్ని చాటిన కానిస్టేబుల్ రాజిరెడ్డి



అక్షర విజేత సిద్ధిపేట

సిద్దిపేట పట్టణానికి చెందిన మహిళ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో బి పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న కానిస్టేబుల్ రాజిరెడ్డి వెంటనే స్పందించి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న ఆమె యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్



అక్షర విజేత గజ్వేల్ :

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన మన్నే వెంకటయ్య గత మూడు రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించివారి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు మార్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్, తాడేం గణేష్, కొట్టాల మహేష్,తదితరులు ఉన్నారు.

## గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

అక్షర విజేత గజ్వేల్:



స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గజ్వేల్ లో ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో తేదీ 21.3 .2025 శుక్రవారం రోజున ఉదయం 10 గంటల నుండి మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనితా అబ్రహం మరియు కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్.సి.హెచ్. శోభారాణి ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. ఈ ఉద్యోగమేళాకు హాజరయ్యే అభ్యర్థులు పిజి, డిగ్రీ పూర్తి చేసిన వారు లేదా ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న వారు అర్హులని ,వీరు రెజ్యూమ్ మరియు జిరాక్స్ సర్టిఫికెట్స్ తీసుకొని రావాలని, రిజిస్ట్రేషన్ మరియు ఇతర వివరములకు 8 9 8 5 7 1 0 3 2 3 నెంబర్ను సంప్రదించాలని తెలియజేశారు. ఇందులో ఐసిఐసిఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫినాన్స్, ఐఫోన్ మ్యానుఫ్యాక్చరింగ్, అపోలో, జెప్టో మరియు ఇతర కంపెనీలు పాల్గొంటా యని అభ్యర్థులు సకాలంలో రావాలని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## మానవ అక్రమ రవాణా అరికడదాం

అక్షర విజేత గరిడేపల్లి



కలిసి కట్టుగా మానవ అక్రమ రవాణాను అరికడదామని, మానవ అక్రమ రవాణా చేసే సంస్థల ఆటకట్టించేందుకు పోలీసులకు ప్రజలు సహకరించాలని గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ పిలుపునిచ్చారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురష్కరించుకుని బుధవారం సంఘమిత్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బాలలు అక్రమ రవాణాకు గురవుతున్నట్టు గమనిస్తే డయల్ 100, లేదంటే చైల్డ్ లైన్ 1098, ఉమెన్స్ హెల్ప్లైన్ 181 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. మానవ అక్రమ రవాణా అరికట్టడంలో స్వచ్ఛంద సంస్థలు ఎంతగానో కృషి చేస్తున్నాయన్నారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చట్టాలు అమలులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, సీసీలు సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా ఏడుపాయలలో భక్తుల సౌకర్యార్థం రాజగోపురం నుండి గుడి వరకు చలువ పందిళ్ళు ఏర్పాటు



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



అక్షరవిజేత,పాపన్నపేట

ప్రసిద్ధపుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదురగభావానీ మాత అమ్మ

వారి దేవాలయ ప్రధాన రహదారిలో వేసవిలో భానుడి తీవ్ర ప్రతాపాన్ని ఎండల దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం రాజగోపురం నుండి ఆలయం వరకు చలువ పందిళ్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గా మాత అమ్మవారి ఆలయ ప్రాంగణాన్ని తహసీల్దార్, ఆలయ అర్చకులు, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. దేవాలయ ప్రాంగణం అంతా కలియతిరిగారు. భక్తులు దర్శనానికి ఏ రోజు ఎంత మంది వస్తుంటారని, మంగళ, శుక్ర, ఆదివారం భక్తుల రద్దీ, సౌకర్యాల గురించి కలెక్టర్ ఆలయ నిర్వాహకులు సిబ్బంది, అర్చకులు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో భక్తులకు ఎండ నుండి ఉపశమనం కలిగించడం కొరకు త్రాగునీరు,చలువ పందిళ్ల నిర్మాణం ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు ఉపయోగంలోకి తీసుకురావాలని, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పాపన్నపేట తహసీల్దార్ సతీష్ కుమార్, ఆలయ ప్రధాన పూజారి ఆర్ శంకర్ శర్మ, పార్థీవ శర్మ,

ఆలయ సిబ్బంది ప్రతాప్ రెడ్డి,బ్రహ్మాచారీ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ పైనా బిజెపి ఇందూరు జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి



తెలంగాణ ప్రజలను బడ్జెట్లో మరోసారి మోసం చేసిన రేవంత్ సర్కార్ , ఇది ఇందూరు ప్రజలను పూర్తిగా విస్మరించిన బడ్జెట్ ఇది, తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖా మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజలకు ఉపయోగపడే బడ్జెట్ కాదు కాంగ్రెస్ పార్టీ నాయకుల జేబులు నింపుకుని, ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్లో మహిళలకు, వృద్దులకు, చేనేత్ కార్మికులకు, ఆటో కార్మికులకు, దళితులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీల పైన కాంగ్రెస్ ప్రభుత్వం మరోమారు మోసంచేసినట్లే. ఇరిగేషన్ శాఖ్ కింద ఇందూరు జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఈ బడ్జెట్ లో దాని అమలు గురించి ఎక్కడా స్పష్టత లేదు.

వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్ కేవలం రైతు భరోసాకు మాత్రమే సరిపోతుందని, ఇక రైతు రుణమాఫీ, రైతు కూల్లలు, కౌలు రైతుల సంక్షేమానికి నిధులు కేటాయింపులు లేవీ. ఇందూరు జిల్లాలో ఇన్నాళ్లుగా పెండంగ్ లో ఉన్న జాక్రాన్ పల్లి ఎయిర్ పోర్ట్ నిర్మాణం గురించి కూడా ఈ బడ్జెట్ లో ఎలాంటి ప్రకటన లేకపోవడం సిగ్గుచేటు. తెలంగాణ యూరివర్సిటీ రోజురోజుకు అనేక సమస్యలను ఎదుర్కంటునప్పటికీ, దాని అభివృద్ధికోసం ఈ బడ్జెట్ లో ఒక రూపాయి కూడా కేటాయించకపోవడం నిరాశాపరిచిందన్నారు. ఇక కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని, కానీ కాంగ్రెస్ బడ్జెట్ లో గల్ఫ్ కార్మికుల గురించి ఏలాంటి ప్రస్తావనే లేకపోవడం తొ కార్మికులను మోసం చేసిన ట్లే. అలాగే గల్ఫలో మరణించిన కార్మికుల కుటుంబాలకు ఒక్కరికి 5 లక్షలు పరిహారం అందజేస్తామని భరోసా ఇచ్చిన కాంగ్రెస్ ఈ బడ్జెట్లో నిధులు కేటాయించలేదు.

కాంగ్రెస్ అధికార్ంలోకి వచ్చిన 6 నెలలోపు చక్కెర కర్మాగారాలను తెరిపిస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని, బోధన్ లోని నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి ఈ బడ్జెట్ లో దాని ఊసే లేకపోవడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి ఏమిటో అర్ధమవుతోంది. కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టిలో అధికార్ంలోకి రాగానే పెళ్లి చేసుకునే యువతులకు 10 గ్రాముల బంగార్ం, లక్ష రూపాయల నగదు, అర్హులైన మహిళలకు ఎలక్రిటక్ స్కూటర్లు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగందని, అయితే ప్రస్తుత బడ్జెట్లా దాని గురించి ప్రస్తావనే లేదు. ఎన్నికల మెనిఫెస్టిలో ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల ను భర్తీ చేస్తామని, అలాగే ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పడం జరిగందని, కానీ ఎక్కడా కూడా జాబ్ క్యాలెండర్ గురించిన నూతన ఉద్యోగాల ప్రస్తావన లేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలకు ఘోరీ కట్టి, తెలంగాణ ప్రజల సొమ్ము కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు యువ వికాసం పేరుతో 6000 కోట్లు పంచడం సిగ్గుచేటని, ఇది యువ వికాసం కాదు. కాంగ్రెస్ వికాసంలా ఉంది.

కాంగ్రెస్ పార్టీ వంద రోజులలో అమలు చేస్తామని 6 గ్యారంటీలు 500 రోజులైనా ఎందుకు అమలు చేయడం లేదు. ఇందూరు జిల్లా అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయంచకుండా ఇందూరు జిల్లా ప్రజలను మరోసారి దగా చేయడమే చూపించడం జరిగింది. తెలంగాణ ప్రజలను బడ్జెట్లో మరోసారి మోసం చేసిన రేవంత్ సర్కార్ , ఇది ఇందూరు ప్రజలను పూర్తిగా విస్మరించిన బడ్జెట్ ఇది.

## నగరంలో రాత్రి సమయంలో ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

నిజామాబాద్ నగరంలోనీ ఎల్ఐసి చౌరస్తా , దేవి రోడ్ చౌరస్తా, పులంగ్ చౌరస్తా, ఆర్ఆర్ చౌరస్తా, పెద్ద బజార్, నెహ్రూ పార్క్, హైమది బజార్, బోధన్ బస్టాండ్, రైల్వే స్టేషన్, ఆర్టీసి బస్టాండ్లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు, ప్రజల భద్రత, ప్రమాదాలు, దొంగతనాలు తదితర వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల వాహనాలకు సంబందించిన పేపర్స్ చెక్ చేసారు.ఎలాంటి పని లేకుండా రాత్రి సమయంలో తిరిగే యువతకు కౌన్సిలింగ్ నివాహించారు. ఆర్టిసి బస్టాండ్, రైల్వే స్టేషన్ లో, పరిసర ప్రాంతాలలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. అక్కడ గల అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.



## శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయానికి 150 కేజీల బియ్యం అందజేత

అక్షర విజేత, గణపురం:



గణపురంమండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతా రామచంద్ర స్వామి దేవాలయం లో ఏప్రిల్ 6తారీకు ఆదివారం జరగ బోయే శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవానికి మండల కేంద్రంలోని వెలుతుల్లపల్లి గ్రామం వాస్తవ్యులు దుగ్యాల నర్సింగరావు అదేవిధంగా కాలువ ఆనందం గణపురం వాస్తవ్యులు వెంకటేశ్వర రాజుమెకానిక్ 150 కేజీల బియ్యాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గారిని కలిసిన అదనపు డిసిపి శ్రీనివాస్ రావు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :




నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్., ను మర్యాదపూర్వకముగా స్పెషల్ బ్రాంచ్ ఎసిపి ఎస్. శ్రీనివాస్ రావు కు అదనపు డిసిపిగా పదోన్నతి వచ్చిన సందర్భంగా ఎస్. శ్రీనివాస్ రావు గారు పుష్పగుచ్చాని అందజేశారు. ఈ సందర్భంగా అదనపు డిసిపిని సిపి స్వాగతిస్తూ అభినందించారు

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి చేయడం సిగ్గుచేటు

- సకల సౌకర్యాలతో గజ్వేల్ ను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దే
- కెసిఆర్ హయాంలో గజ్వేల్ అభివృద్ధిలో 50 సంవత్సరాలు ముందుకు
- దాడి చేసిన వారి పై పోలీసులకు ఫిర్యాదు,దాడిని తీవ్రంగా ఖండించిన నాయకులు
- బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్:**

గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు.ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై కొంతమంది అల్లరిముఖులు చేసిన అనుచిత మరియు అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.తాళాలు పగలగొట్టి గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేసిన అల్లరిముకలపై గజ్వేల్ పోలీస్ స్టేషన్లో చట్టారిత్య చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని కంప్లైంట్ ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు.కెసిఆర్ గత పది సంవత్సరాల పరిపాలన కాలంలో గజ్వేల్ నియోజకవర్గంలో ఉచిత పేద పిల్లలు చదువుకోవడానికి హాస్టల్ వసతులను కల్పిస్తూ ఎడ్యుకేషన్ హబ్ నిర్మాణం చేశారన్నారు.గజ్వేల్ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించడానికి మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ లాంటి నిర్మాణాలను చేశారన్నారు.గజ్వేల్ నుండి ప్రతి గ్రామానికి ప్రతి పట్టణానికి అనుసంధానంగా రైతుల పండించిన పంటలను తరలించడానికి సులువుగా రవాణా చేసుకోవడానికి డబుల్ రోడ్ల నిర్మాణం చేయడం జరిగిందన్నారు.అంతే కాకుండా గజ్వేల్ పట్టణం చుట్టూ రింగ్ రోడ్డును ఏర్పాటు చేసిన ఘనత కేసిఆర్ ది అన్నారు.గజ్వేల్ నడిబొడ్డున పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అధునాతనమైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ఏర్పాటు చేశారన్నారు.గజ్వేల్లో పరిపాలన సౌలభ్యం కోసం సమీకృత కార్యాలయం,ఆహ్లాదమైన వాతావరణం కోసం అర్బన్ పార్క్,విశాలమైన రోడ్లు,దోమల నివారణకు 150 కోట్ల రూపాయలతో యూజీడిని నిర్మాణాలు,బస్టాండ్ ల నిర్మాణాలు,డబుల్ బెడ్ రూమ్ లో నిర్మాణాలు ఇలా చెప్పుకుంటూ పోతే దాదాపు పది సంవత్సరాల కాలంలో పదివేల కోట్ల అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ ది అన్నారు.గజ్వేల్ నియోజకవర్గం కెసిఆర్ హయాంలో అభివృద్ధిలో 50 సంవత్సరాలు ముందుకెళ్లిందన్నారు.కెసిఆర్ గజ్వేల్ యొక్క రూపు రేఖలను మార్చారన్నారు



గజ్వేల్ కు రైలు సౌకర్యం కల్పించిన ఘనత కెసిఆర్ ది అన్నారు.కానీ కొంతమంది సన్నాసులు మూరు?లకు అది అర్థం కావడం లేదని తెలిపారు.కొంతమంది మూరు?లకు పచ్చ కామెర్లు వచ్చి ఏం మాట్లాడాలో తెలవక,ఏం చేయాలో తోచక పిరికిపందల్లాగా వచ్చి దాడి చేయడానన్ని తీవ్రంగా ఖండించారు.మూర్ఖులకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్న ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది,కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉంది మీకు దమ్ము ధైర్యం ఉంటే గజ్వేల్ నియోజకవర్గనికి పదివేల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.అది చేయడం మీకు చేతకాదు మీరు అసమర్థ దద్దమ్మలు,కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దాదాపు 12 సంవత్సరాలు అధికారంలో ఉండి 114 లక్షల కోట్ల అప్పుచేసి నరేంద్ర మోడీ గజ్వేల్ కు ఏం చేశారు చెప్పాలన్నారు.అప్పు చేసిన నరేంద్ర మోడీని ఏమని పిలవాలని చెప్పాలన్నారు.మెదక్ జిల్లాలో ఎంపీ పార్లమెంటు గెలిచిన రఘునందన్ రావు ఉమ్మడి మెదక్ జిల్లాకు ఏమి అభివృద్ధిని కార్యక్రమాలు చేపట్టారు ఈ అల్లరి ముఖాలు చెప్పాలన్నారు.మీకు దమ్ము ఉంటే మీ ప్రధానమంత్రి మీద, మీ రఘునందన్ రావు మీద దాడి చేయాలన్నారు.చేతకాకుండా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు.ఇప్పటికైనా ఇది మానుకోవాలన్నారు లేని పక్షంలో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వంటేరు ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**అక్షర విజేత, గణపురం:**

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గణపురంలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈరోజు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులకు తరగతి వారీగా విద్యాబోధన చేయడం జరిగినది. ముఖ్యంగా వారు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం వలన భవిష్యత్తులో ఈ వృత్తిని ఎంచుకోవడానికి వారికి అనుభవ పూర్వకంగా తెలుస్తుంది. వారు ఉపాధ్యాయులు చెప్పే అటువంటి విషయాలు క్రమశిక్షణతోనేర్చుకోవాలని ఎటువంటిఅల్లరిపనులుచేయకూడదనివారికి అనుభవ పూర్వకముగా తెలుస్తుంది.ఈ కార్యక్రమంలో హెచ్ఎం గాఎండిరిజ్వాన్ ,ఆర్అక్షయ ఉపాధ్యాయులుగా ఎస్కె తస్లీమా, ఎస్కె రుబీనా, తన్విక, ఎస్ కే తస్బీన్, హర్షిత్, మణిరతన్ ,సంతోష్ ,శృతి ,సిరి చందన ,పీఈటిగా రమ్య, అటెండర్ గా సిద్ధార్థ్ వ్యవహరించారు .ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం దూలం కుమారస్వామి ఉపాధ్యాయులు కే కుమారస్వామి, జి దేవేంద్ర ,కే జలంధర్,ఎం శ్రీధర్,డి చంద్రమౌళి ,జి స్వర్ణలత, జి అనూష పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఖో ఖో పోటీలకు ఎంపికైన చాగంటి ఆనంద్

**అక్షర విజేత, సికింద్రాబాద్**



జింఖానా గ్రౌండ్ లో జనవరి 23 24 తేదీల్లోజరిగినఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖో ఖో క్రీడ ఎంపికలో హనుమకొండ జిల్లా కాజీపేట మండల కేంద్రానికి చెందిన చాగంటి ఆనంద్ ఎస్ ఎఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ గా జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాల లో టీచరుగా పనిచేస్తూ,ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ రాష్ట్ర స్థాయి ఖో ఖో ఎంపికలో పాల్గొని, అత్యుత్తమ క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు జెడ్పిహెచ్ఎస్ టేకుమట్ల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి చిధిరాల సుధాకర్ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ బుధవారము విలేకరుల సమావేశంలో తెలిపారు. జాతీయస్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఖో ఖో పోటీలకు ఎంపికైన చాగంటి ఆనంద్ తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ఈనెల21 నుండి 24 వరకు న్యూఢిల్లీలో జరుగు జాతీయ స్థాయి సివిల్ సర్వీసెస్ ఖో ఖోపోటీలలో పాల్గొంటారని తెలిపారు.జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖో ఖో పోటీలకు ఎంపికైన చాగంటి ఆనంద్ విద్యార్థి దశలో అనేక రాష్ట్రస్థాయి , జాతీయస్థాయి పోటీలలో పాల్గొనడం జరిగింది అని, పాఠశాల విద్యార్థులకు క్రీడా మెలకువలు నేర్పుతూ క్రీడలలో పాల్గొని, జాతీయ స్థాయికి ఎంపిక కావడం గొప్ప విషయం అని, జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖోఖోపోటీలకు ఎంపికైన టీచర్ చాగంటి ఆనంద్ ను జిల్లా డి వై స్ ఓ చిర్రా రఘు,పి ఆర్ టి యుతెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆరె రాకేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుచ్చిరాములు, పి ఈ టి ఏ టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టికొప్పుల సురేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం,వివిధ జిల్లా క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు,మండల ప్రజాప్రతినిధులు,ప్రజలు అభినందించారు.

# ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునే విధంగా వారిలో అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు.బుధవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్లుగా నమోదు, మార్పులు చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్ల నియామకం, ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థుల ఖర్చుల సమర్పన తదితర అంశాలపై అదనపు కలెక్టర్లు కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,యువతలో ఓటు ప్రాముఖ్యతను కలిగి ఉండేవిధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫారం 6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. మీసేవ, ఆన్ లైన్ , హెల్ప్ లైన్, మొబైల్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఫారం 7 ద్వారా మార్పులు చేర్పులు చేసుకోవచ్చని అదేవిధంగా ఫారం 8 ద్వారా ఓటరు బదిలీ, పోలింగ్ కేంద్రం బదిలీ, కుటుంబ సభ్యులు ఒకే పోలింగ్ కేంద్రానికి మార్చుకోవడం, ఓటరు ఐడీలో



మార్పులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

బూతు స్థాయి ఏజెంట్ల నియామకం వారం రోజుల్లోగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అదనపు కలెక్టర్ సూచించారు. జాబితాలను పోలింగ్ కేంద్రం వారిగా బిఎల్ఏ ల మొబైల్ నంబర్ తో సహా తహసిల్దార్లకు లేదా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి జిల్లా పార్టీల అధ్యక్షుల సంతకాలతో సమర్పించాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ, డిప్యూటీ తహసిల్దార్ ఉష్యా నాయక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ అభివృద్ధి,సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకువెళ్లే విధంగా వుంది

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**



రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ సంక్షేమాన్ని అభివృద్ధిని ఏకకాలంలో ముందుకు తీసుకువెళ్లే విధంగా ఉంది. ఒకపక్క రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళుతూ ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఐటీ,వ్యవసాయ రంగం కోసం అత్యధిక నిధులు కేటాయించడం హర్షం వ్యక్తం చేస్తున్నాను. అదేవిధంగా సంక్షేమం విషయంలో రైతు భరోసా, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల అభివృద్ధి కొరకు నిధులు కేటాయించడం, స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువకులకు వృత్తి నైపుణ్యం అందించి స్వయం ఉపాధి కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఒరవడి సృష్టించింది. అభివృద్ధి సంక్షేమం సమనంగా ముందుకు తీసుకువెళ్లే విధంగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టింది. గతంలో 10 సంవత్సరాలలో టిఆర్ఎస్ విస్మరించిన అంశాలన్నింటికీ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు నిధులు కేటాయించింది. అన్ని వర్గాలు ఆదరించే విధంగా ఎస్సీ సంక్షేమానికి 40 వేల కోట్ల రూపాయలు, ఎస్టి సంక్షేమానికి 17వేల కోట్ల రూపాయలు, మైనార్టీ సంక్షేమానికి 3500 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో భట్టి విక్రమార్క గారు అద్భుతమైన బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. కచ్చితంగా తెలంగాణ బడ్జెట్ దేశంలోని నంబర్ వన్ నిలుస్తుంది. అదేవిధంగా నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రం ఏర్పాటు చేస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ,ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

# రైతుల పక్షాన అలుపెరగని పోరాటం చేసేదే బిఆర్ఎస్ పార్టీ




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

రైతుల పక్షాన పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. శాసనమండలి ఆవరణలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రాష్ట్రంలో ఓవైపు విస్తారంగా వర్షాలు పడి నీళ్లు సమృద్ధిగా ఉండగా ఎండలవల్లే పంటలు ఎండుతున్నాయని కాంగ్రెస్ నేతలు మాట్లాడటం రైతుల పట్ల వారికున్న శ్రద్ధ ఏపాటిదో అర్థమవుతోందని అన్నారు. ఈ ప్రభుత్వానికి వాటర్ మేనేజ్మెంట్ తెలియక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్లనే రాష్ట్రంలో కరువు వచ్చిందన్నారు. కేసీఆర్ మిషన్ కాకతీయ ద్వారా చెరువులు నింపారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఆయకట్టు కింద ఉన్న పొలాలు కూడా ఎండిపోతున్నాయని విమర్శించారు. మార్చి లోనే ఈవిధంగా ఉంటే ఏప్రిల్, మే నెల ల్లో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయడు 10వేల క్యూసెక్కుల నీళ్లు ఎత్తుకుపోతుంటే చూస్తూ ఊరుకుంటున్నారని మండిపడ్డారు. హైద్రాబాద్ లో వాటర్ ట్యాంకర్లు పెరిగాయన్నారు. కేసీఆర్ రైతుల కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టించారని ఆయన మీద కోపంతో ఆ నీళ్లు వాడుకోక పోవడం కరెక్ట్ కాదన్నారు. ఇప్పటికైనా ఉన్న నీటి వనరులు వాడుకొని



రైతులకు నీళ్లు ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు.

# అందరికీ ఆమోదయోగ్యంగా రాష్ట్ర బడ్జెట్

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

బుధవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అందరకీ ఆమోదయోగ్యంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. తాను సలహాదారుగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెల్ఫేర్ శాఖలకు తగిన ప్రాధాన్యం లభించేలా బడ్జెట్లో తగిన ప్రయత్నం చేశానన్నారు. మైనార్టీ శాఖకు రూ.3591 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి 40232కోట్లు, ఎస్టీ సంక్షేమానికి 17169 కోట్లు, బీసీ సంక్షేమానికి 11405 కోట్లు, మూడు లక్షల నాలుగు,వేల 965 కోట్లతో అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేసే విధంగా తెలంగాణ బడ్జెట్ వ్యవసాయ అనుబంధ రంగానికి పెద్ద పీట వేస్తూ 24439 కోట్లు కేటాయించారని మహమ్మద్ అలీ షబ్బీర్ తెలిపారు. స్త్రీ శిశు సంక్షేమానికి 2862 కోట్లు, వైద్య ఆరోగ్య శాఖకు 12,393 కోట్లు, విద్య రంగానికి 28108 కోట్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. వ్యవసాయ రంగానికి నీటిని అందించడానికి నీటిపారుదల శాఖకి 27373 కోట్లు కేటాయించి రైతు పక్షపాతి ప్రభుత్వంగా ముద్రం వేసుకున్నామని తెలిపారు. పట్టణాభివృద్ధి తో పాటు పల్లెల అభివృద్ధికి బడ్జెట్లో పెద్దపీట వేశామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్లో మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. వారిని కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో పలు పథకాలను ప్రతిపాదించిన రేవంత్ సర్కారు గ్రామీణ మహిళాభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి పథకం, ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రంగాలకే బడ్జెట్లో అధికంగా నిధులు కేటాయించారని తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ హామీల అమలుకు దాదాపుగా రూ.56084 వేల కోట్లకు పైగా నిధులు ముఖ్యంగా రైతు భరోసా పథకానికి రూ.18 వేల కోట్లతో కలిపి ఒక్క వ్యవసాయ శాఖకే అత్యధికంగా



రూ.43 వేల కోట్లకు పైగా నిధులు, సంక్షేమ శాఖలన్నింటికీ కలిపి రూ.40 వేల కోట్లు, విద్యుత్ శాఖకు రూ.21221 వేల కోట్లు, వైద్యశాఖకు రూ.12393 వేల కోట్లు నిధులు కేటాయించారని షబ్బీర్అలీ పేర్కొన్నారు.

## పోలీస్ కమిషనర్ ని కలిసిన నిజామాబాదు ట్రైయినీ కలెక్టర్




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్.,ను నిజామాబాదు ట్రైయినీ కలెక్టర్ స%శీ%కేత్ కుమార్ బుధవారం మర్యాదపూర్వకముగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాదు ట్రైయినీ కలెక్టర్ ను సిపి ఆహ్వానించి అభినందించారు.

## డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన నలుగురికి జైలు శిక్షా, 9 మందికి జరిమానా



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

ఆదేశాల మేరకు మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 13 మందికి ట్రాఫిక్ ఏ.సి.పి టి.నారాయణ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ గురువారం కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ ఎదుట హాజరుపరచగా 9 మందికి రూ.13500 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఎసిపి తెలిపారు. వారిలో దుర్గయ్య తండ్రి హనుమంతు( బాసర) అను వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష, ఏ.రాజేశ్వర్ (గాయత్రి నగర్), టి వెంకటేష్ (ఆర్యనగర్) బీ.చంటి అను వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు నగరంలో ప్రమాదాలనివారణకు డ్రంకన్ డ్రైవ్ చేపట్టినట్లు ఎసిపి తెలిపారు.

## విశ్వ నగరాభివృద్ధిని బడ్జెట్లో పూర్తిగా విస్మరించారు బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

అక్షర విజేత, కుత్బుల్లాపూర్



తెలంగాణ బడ్జెట్ సమావేశంలో భాగంగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్లో మహానగరాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడంపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ మహానగరాన్ని నలుమూలల అనుసంధానం చేస్తూ ఎంతోమంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చే హైదరాబాద్ మెట్రో కు బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. హైదరాబాద్ నగరానికి ప్రతి సంవత్సరం పదివేల కోట్లు కేటాయిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నా మాటలు చెప్పడానికే కానీ చేతల్లో ఉండవని మరో మారు నిరూపిస్తూ హైదరాబాదు నగరానికి నిధులు కేటాయించకపోవడం నగరవాసులను తీవ్రంగా అవమానించడమే. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టి పూర్తిచేసిన ఎస్ఎన్డిపి, ఎస్.ఆర్.డి.పి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పుకోవడం సిగ్గుచేటు. తెలంగాణను పూర్తి ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా మార్చేందుకు మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్గదర్శకత్వంలో శంకుస్థాపన చేపట్టిన మల్టీస్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు. దీంతో నిరుపేదలకు అందాల్సిన వైద్యం మరింత ఆలస్యం కానుంది బడ్జెట్లో ఉన్న నగరాన్ని విస్మరించి ముఖ్యమంత్రి ఊహల నగరమైన ఫ్యూచర్ సిటీ కేంద్రంగా నిధుల కేటాయింపు కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారంతో ప్రజలను మోసం చేయడానికి ఒక ఎత్తుగడ మాత్రమేగానీ, అభివృద్ధి సంక్షేమం గురించి కాదు అని మండిపడ్డారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 08, మందికి 12,000/- వేల రూపాయల జరిమానా

**డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష, 1000/- జరిమానా**

అక్షర విజేత సిద్ధిపేట

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 8 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా బుధవారం రోజు సిద్దిపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 8 మందికి కలసి ? 12,000/-వేల రూపాయల జరిమాన విధించారు. ఒక్కరికి 3 రోజుల జైలు శిక్ష విధించారు.మూడు రోజుల జైలు శిక్ష పడిన అతని వివరాలు.కొల్పుల నర్సింలు తండ్రి యాదగిరి, గ్రామం బందారం మండలం కొండపాక.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూలి మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## రాష్ట్రీయ గ్రామీణ సాక్షరతా మిషన్ న్యూఢిల్లీ వారి సౌజన్యంతో ఒకటవ తరగతి విద్యార్థులకు బ్యాగులు పంపిణీ !!



అక్షర విజేత, శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని చెంది మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చండీలో ఒకటవ తరగతి విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు .ఈ బ్యాగులను రాష్ట్రీయ గ్రామీణ సాక్షరత మిషన్ న్యూఢిల్లీ వారు పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సురేందర్, మరియు సీనియర్ఉపాధ్యాయులు దయానంద రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్ప మేడం ,ఉపాధ్యాయులు జీవరత్నం, నారాయణరావు, వరగంటి సంతోష్ కుమార్ లు విద్యార్థినీ విద్యార్థులు బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్యూమరేటర్ల ధర్నా



అక్షర విజేత, కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం ముందు ఎన్యూమరేటర్లు ధర్నా నిర్వహించారు. కులగణన సర్వేలో భాగంగా పని చేసిన తమకు వేతనాలు ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. డిప్యూటీ కమిషనర్ వెంటనే స్పందించి తమకు వేతనాలు వచ్చేలా పైఅధికారులతో మాట్లాడి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## బాధిత కుటుంబానికి మాజీమంత్రి పరామర్శ



అక్షరవిజేత మామడ:

మండలంలోని కమల్ కోట మాజీ సర్పంచ్ పత్తిరి ఎర్రన్న ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకొని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు చిన్ని గోవర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ రావుల ముత్యంరెడ్డి,మాజీ ఎంపీటీసీ గంగాధర్,మాజీ సర్పంచ్ రాందాస్,శ్రీకాంత్ యాదవ్,రావుల శ్రీనివాస్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కంప్యూటర్ ఆధారిత బోధనా విద్యను పరిశీలించిన మెదక్ డీఈవో రాధా కిషన్!!



అక్షర విజేత ,శివంపేట.

శివంపేట్ మండలంలోని పలు పాఠశాలలో మెదక్ డీఈవో రాధా కిషన్ సందర్శించడం జరిగింది.ఇందులో భాగంగా ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించగలరు లేనియెడల శాఖాపరమైనటువంటి చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు. ఇందులో భాగంగా జడ్పీహెచ్ఎస్ చండీ పాఠశాలలో ప్రార్థన సమయానికి హాజరైనారు.పిఎస్ చెంది పాఠశాలను అదేవిధంగా జడ్పీహెచ్ఎస్ గోమారం పీఎస్ ఎస్సీ కాలనీ గోమారం పీఎస్ శివాలయం నగర్ పిఎస్ చిన్న గొట్టిముక్కల జెడ్పిహెచ్ఎస్ చిన్న గొట్టిముక్కల పాఠశాలలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ కంప్యూటర్ ఆధారిత బోధనా విద్యను పరిశీలించడం జరిగింది వెనుకబడిన విద్యార్థులకు వి మెరుగైన విద్యా అందించడం కోసం కంప్యూటర్ ఆధారిత బోధన జరుగుతుంది పిఎస్ చెంది పిఎస్ చిన్న గొట్టుముక్కల పాఠశాలలో జరుగుచున్నది ఈ ప్రోగ్రాం ని పరిశీలించడం జరిగింది ఇందులో భాగంగా ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఈవో వెంట శివంపేట మండల ఎంఈఓ బుచ్చనాయక్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

## మహేశ్వరం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**మహేశ్వరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కట్టె కొమ్ముల జగన్ రెడ్డి**
**ప్రధాన కార్యదర్శిగా పుంజాల హేమంత్ గౌడ్**
**జర్నలిస్టు సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తా**
**విలువలతో కూడిన జర్నలిజానికి అందరూ కృషి చేయాలి**
**మహేశ్వరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కట్టె కొమ్ముల జగన్ రెడ్డి**

అక్షర విజేత మహేశ్వరం





జర్నలిస్టు సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని మహేశ్వరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా జగన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పుంజాల హేమంత్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలో బుధవారం నాడు మహేశ్వరం మండల జర్నలిస్టులు అందరూ కలిసి మహేశ్వరం జర్నలిస్టుల మండల కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. మహేశ్వరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కట్టే కొమ్ముల జగన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా హేమంత్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహేశ్వరం సీనియర్ జర్నలిస్టులు ఒత్తుల రఘుపతి, దోమ యాదగిరి రెడ్డి,ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రఘుపతి,యాదగిరి రెడ్డి, మహేశ్వరం జర్నలిస్టులు అందరికీ పలు సూచనలు చేశారు. సీనియర్ జర్నలిస్టుల సలహా తీసుకుంటూ విలువలతో కూడిన జర్నలిజానికి కృషి చేయాలని అన్నారు. త్వరలో మహేశ్వరం ప్రెస్ క్లబ్ పూర్తి కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. జగన్ రెడ్డి, హేమంత్ మాట్లాడుతూ మహేశ్వరం జర్నలిజం సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి తమ కృషి నిరంతరం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర జ్యోతి వేముల కృష్ణ, సాక్షి రాజ్ కుమార్, మన తెలంగాణ మూడావత్ కబీర్, సూర్య పాల జనార్ధన్, ప్రజా తంత్ర గాజుల నర్సింహా రావు ,ప్రజా కలం తడక నర్సింహా, టి న్యూస్ శ్రీను, హెచ్ఎంటీవీ సాయి ,సామాజిక తెలంగాణ బంటు వెంకటేష్ , క్రైమ్ మిర్రర్ వెంకటేష్,ఐ డి టీవీ రాజేశ్వరి, మహా టీవీ పి నర్సింహా సివిఆర్ భీమ్లా నాయక్ ,ఐ న్యూస్ రాఘవేందర్ చారి ,దిశ ప్రశాంత్,సాక్షి అబిలాష్, అక్షర విజేత చంద్రశేఖర్,నగర నిజం ఒత్తుల భాస్కర్, ఆదాబ్ హైదరాబాద్ ప్రభాకర్, ఏ బి ఎన్ సంతోష్, నవ తెలంగాణ శేఖర్, ఎన్ టీవీ కేదార్ ,6 టీవీ రాజేష్, 99 టీవీ ప్రవీణ్,వన్ టీవీ రాము,, రాజ్ న్యూస్ రాజేందర్ ,వార్త మిర్రర్ సంతోష్,బిగ్ టీవీ శివ, విశ్వంబర నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ హాస్పటల్‌ను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్





**అక్షర విజేత సిద్దిపేట**

బుధవారం రోజు సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్ చేర్యాల పట్టణంలో గలగవర్నమెంట్ హాస్పిటల్ ను సందర్శించి హాస్పిటల్ పనితీరును మెరుగుపరుచుకునే విధంగా సూచనలు చేసినారు.మరియు కస్తూరిబా బాలికల స్కూల్ మరియు హాస్టల్ను సందర్శించినారు. పిల్లలకు పెట్టే ఆహారాన్ని మరియు పరిసరాలను వారి యొక్క క్లాసులోకి వెళ్లి ఎలా విద్యా బోధన జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు ఇక్కడ టీచర్లు కూడా కొన్ని సూచనలు చేయడం జరిగింది. కురుమవాడలో గల అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి వారు పెడుతున్న భోజనము మరియు ఆ పిల్లలతో ఏవిధంగా ఉంటున్నారు అడిగి తెలుసుకుని కొన్ని సూచనలు చేయడం జరిగింది. వారితో ఎమ్మార్వో, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ ఎస్ నాగేందర్ ఉన్నారు.

# ఎండిపోయిన వరి,మొక్కజొన్న పంటలను పరిశీలించిన సిపిఐ నాయకులు

**అక్షర విజేత:చిగురుమామిడి:**



అడుగంటిన భూగర్భ జలాలతో సాగునీరు అందక వరి,మొక్కజొన్న పంటలు ఎండిపోతుండడంతో రైతులు విలవిలలాడుతున్నారని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు,మాజీ జెడ్పిటిసి అందే స్వామిలు మండిపడ్డారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని లంబాడిపల్లె,గాగిరెడ్డిపల్లే తదితర గ్రామాల్లో సాగునీరు అందక ఎండిన వరి,మొక్కజొన్న పంటలను బాధిత రైతులతో కలిసి సిపిఐ పార్టీ,రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడుగంటిన భూగర్భ జలాలతో చేతికి వచ్చే సమయంలో పంటలు ఎండిపోతున్నాయని గౌరవెల్లి నీటితో భూములు తడిసేది ఎప్పుడు అంటూ వారు ప్రశ్నించారు.ఎన్నో అప్పులు చేసి పంటలు వేసిన రైతన్నలకు చివరి దశలో పంటలను కాపాడుకునేందుకు భగీరథ ప్రయత్నాలు చేసిన ఫలితం లేదని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15నెలలు గడిచినప్పటికీ గౌరవెల్లి ప్రాజెక్టు పనులు ముందుకు సాగకపోవడం పట్ల వారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ప్రతి సంవత్సరం సాగునీరు అందక పంటలు చివరి దశలో ఎండుతుండడంతో రైతులు అప్పుల పాలై తీవ్ర మనోవేదన గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ ఉద్యమాల పోరాటాల ద్వారానే మంజూరైన గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు దశాబ్దాలు గడిచినా పూర్తి కాకపోవడం సిగ్గుచేటు అన్నారు. రైతు భరోసా రాక,రైతులకు రుణమాఫీ కాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి చిగురుమామిడి మండలంలో ఎండిపోయిన వరి,మొక్కజొన్న పంటలను వ్యవసాయ శాఖ అధికారులచే సర్వే చేసి వరి పంటకు 40వేలు,మొక్కజొన్న పంటకు 30వేల నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు.ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే గౌరవెల్లి ప్రాజెక్టు పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని వారు కోరారు.లంబాడిపల్లె గ్రామంలో చేతికొచ్చిన వరి పంట ఎండిపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన రైతు చందబోయిన బాలయ్యకు 5వేల రూపాయల చెక్కును సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి అందజేశారు.రైతులు అధైర్యపడొద్దని సిపిఐ పార్టీ అండగా ఉంటుందని వారు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి,నాయకులు ఎనగందుల రాజయ్య,గోలి బాపురెడ్డి,అందే చిన్నస్వామి, విలాసాగరం అంజయ్య,మంద ఎల్లయ్య, కయ్యం తిరుపతి,కయ్యం వీరన్న, బింగి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలి

**విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత.**



**అక్షర విజేత:చిగురుమామిడి:**

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం పీఆర్పీ న్యూస్ యూట్యూబ్ ఛానల్ వారి ఆధ్వర్యంలో 30మంది విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసి ప్రోత్సహించిన పిఆర్పీ న్యూస్ యూట్యూబ్ ఛానల్ వారికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ పావని,తాజామాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్,మన తెలంగాణ రిపోర్టర్ పత్తెం శ్రీనివాస్,పీఆర్పీ న్యూస్ ఛానల్ సీఈఓ పత్తెం రమేష్,మనం రిపోర్టర్ శేషం నరసింహచార్యులు,సూర్య రిపోర్టర్ జేరుపోతుల సదానందం, తెలంగాణ పత్రిక రిపోర్టర్ ఎనగందుల అశోక్,పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు

**అక్షర విజేత రాజేంద్రనగర్**

నార్సింగి ఔటర్ సర్వీస్ రోడ్డులో ఆటో, బైక్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళు_తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడ్డాడు.ఈ ప్రమాద ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే నార్సింగి నుంచి గచ్చిబౌలి వైపు ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ తన ద్విచక్ర వాహనంపై అతివేగంగా వెళ్తుండగా వెనకాల నుంచి వస్తున్న ఆటో డ్రైవర్ అదే స్పీడ్‌లో వచ్చి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కానిస్టేబుల్ ఎడమ కాలు విరిగింది. వెంటనే ఆసుపత్రికి తరలించి గాయాల పాలైన వారిని చికిత్స అందిస్తున్నారు. జరిగిన ప్రమాదాన్ని గమనించిన ఆటో డ్రైవర్ రోడ్డుపై ఆటో వదిలేసి పరుగులు తీస్తుండగా స్థానికులు అతని పట్టుకొని నార్సింగి పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర వార్షికోత్సవమునకు హాజరైన ఎమ్మెల్యే, మండల మాజీ ప్రజా ప్రతినిధులు!!



**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మూడవ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరైనారు. అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలతో నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో ఉండాలని ఆ రేణుక ఎల్లమ్మ తల్లి దేవతను వేడుకున్నాను అని అన్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ భాయ్, శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు లాయక్ బాయ్, మరియు మండలంలోని వివిధ గ్రామాల టిఆర్ఎస్ నాయకులు మరియు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# భవిత సెంటర్‌లో విద్యార్థులకు ఉపకరణాలు అందజేత



**అక్షరవిజేత, ఏర్గట్ల**

నేడు ఏర్గట్ల మండలం భవిత సెంటర్లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అలింకో క్యాంపు నిజామాబాద్ వారు ఇచ్చినటువంటి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సహాయ ఉపకారణాలు ఎంఈఓ బి ఆనంద్ రావు కాంప్లెక్స్ హెచ్ఎం కృష్ణ చారి రాష్ట్ర యుటిఎఫ్ అధ్యక్షులు డి.సత్య నంద్ ప్రత్యేక అవసరాలు గల ఉపాధ్యాయుడు బి ఉదయ్ కుమార్ సి ఆర్ పి గంగ ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సహాయ ఉపకరణాలు అందజేయడం జరిగింది. అని ప్రత్యేక అవసరాలు గల ఉపాధ్యాయుడు ఉదయ్ కుమార్ తెలిపారు.



# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**అక్షర విజేత , బాల్కొండ**

పదవ తరగతి పరిక్షలు నేపథ్యంలో పరీక్షల నిర్వహణకు సంబంధించి మండల విద్యాశాఖ పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే ఈ పరీక్షలకు బాల్కొండ మండలం నుంచి మొత్తం 564 మంది విద్యార్థులు హాజరు కానున్నారు మంది విద్యారులు హజరుకానున్నారు. ఇందులో, 376 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు108 ప్రైవేట్ విద్యార్థులు మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది ( జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ, ప్రభుత్వ జూనియర్ కళాశాల బాల్కొండ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిషన్ నగర్) . ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘా ఉంటుంది. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ ప్రకటనలో తెలియజేశారు.

# ఆలయ ధర్మశాలకు 13 లక్షల నిధులు



**అక్షర విజేత, మోర్తాడ్**

మోర్తాడ్ మండలం శెట్పల్లి గ్రామం శివాలయంలో నూతన ధర్మశాల భవన నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు బుధవారం భూమి పూజ చేసారు. ఈ భవనం కొరకై 13లక్షల ప్రత్యేక నిధులు మంజూరు చేసిన బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ కు గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. భూమి పూజ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్యాల రాములు, ఇంచార్జ్ గడ్డం అనిల్, గ్రామ శాఖ అధ్యక్షులు లక్మ రంజిత్, మండల ఉపాధ్యక్షులు బద్దం దేవేందర్ తో పాటు నాయకులు బబ్బురినవీన్, మెంచుశ్రీనివాస్, లక్మ గంగాధర్, పుప్పాల లింగారెడ్డి, పుప్పాల నర్సయ్య, మెంచు నవీన్, రాడె లింబన్న, సత్యం, చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం

**అక్షర విజేత, మోర్తాడ్**

ఎస్ సి వర్గీకరణ అంశంపై శాసన సభలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు ఎమ్ ఆర్ పి ఎస్ మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు చట్లపల్లి మారుతి ఒక ప్రకటనలో తెలిపారుల

# ఉదయం ప్రార్థన సమయానికి

## చండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను తనిఖీ చేసిన జిల్లా విద్యా శాఖ అధికారి.!రాధాకృష్ణ!!



**అక్షర విజేత, శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలోని చండీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను జిల్లా విద్యా శాఖ అధికారి రాధాకృష్ణ శివంపెట్ మండలం లోని వివిధ పాఠశాలలను తనిఖీ చేశారు .చండి ఉన్నత పాఠశాల గోమారం ఉన్నత పాఠశాలను పరిశీలించారు అనంతరంపదవ తరగతి పరీక్ష కేంద్రాలు వీటిలో గల సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో తోపాటు వివిధ ప్రాథమిక పాఠశాల లను కూడా సందర్శించారు.ఆయన వెంట మండల విద్యా శాఖ అధికారి కె, బుచ్యా నాయక్ , ఉన్నారు . ఈ సందర్భంగా మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ మాట్లాడుతూఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి మన మెదక్ జిల్లాకుమంచి పేరు తేవాలని అభిలషించారు.అలాగే మెడిసినల్ కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసిన గోమారం ఉన్నత పాఠశాల సిబ్బందిని జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ అభినందించారు.

# విద్యార్థుల ఫోటోలతో క్యాలెండర్ ఆవిష్కరణ..



**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**




చందుర్తి మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థుల ఫోటోలతో డిజైన్ చేసిన క్యాలెండర్ - 2025 ను మండల విద్యాధికారి వినయ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ మండల విద్యాధికారి మాట్లాడుతూ మన మండలంలో ఉన్న ఏకైక పీఎం శ్రీ పాఠశాల చందుర్తి ఎంపీపీఎస్ పాఠశాల అని, ఈ పాఠశాల విద్యార్థుల కోసం చాలా అద్భుతమైన, వినూత్న కార్యక్రమాలను చేపడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థుల వ్యక్తిగత ఫోటోలతో కూడిన క్యాలెండర్ ను రూపొందించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందిస్తూ విద్యార్థుల మరియు తల్లిదండ్రుల ఆదరాభిమానాలను చూరగొంటున్నారని ఈ ఆనవాయితీని మున్ముందు కొనసాగిస్తూ పాఠశాలలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్యను పెంపొందించడానికి ఉపాధ్యాయ బృందం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేముల సుజాత, గుర్రం బాలకిషన్, ఉపాధ్యాయులు ప్రసాద్, శ్రీధర్, రవి, నరేష్, అనిత, మమత, స్వప్న, జ్యోతి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి కలెక్టర్ సాయం.

**రూ.50 వేల చెక్కు అందజేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**



**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

అగ్ని ప్రమాదంలో ఇల్లు, సామాగ్రి కాలిపోయిన బాధిత కుటుంబానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అండగా నిలిచారు. ఎల్లారెడ్డిపేట మండలం దేవునిగుట్ట తండాకు చెందిన ఏ. కైక కు సంబంధించిన పూరి గుడిసె మంగళవారం రాత్రి విద్యుత్ ప్రమాదంలో కాలిపోయింది. దీంతో ఇంట్లోని వంట సామగ్రి, బియ్యం, కూలర్ ఇతర సామాగ్రి కాలి, పాడైపోయాయి. తమను ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు బుధవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ను కలిసి విన్నవించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బాధిత కుటుంబానికి రూ. 50 వేల చెక్కును అందజేశారు. తమను ఆదుకున్న కలెక్టర్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్...
## బాయిల్డ్, రా రైస్ మిల్లర్లతో సమావేశం...





**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

సీఎంఆర్ లక్ష్యం ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా

పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. ఖరీఫ్, రబీ సీజన్ రైస్ అప్పగింత, బ్యాంక్ గ్యారంటీ అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు రబీ సీజన్ 2023-24 లో దిగుమతి చేసుకున్న ధాన్యం - 2,56,343 టన్నులు, మొత్తం బియ్యం 1,74,313 ఇవ్వాల్సి ఉండగా, 1,43,656 టన్నులు ఇచ్చారు. అలాగే ఖరీఫ్ 2024-25 దిగుమతి చేసుకున్న ధాన్యం - 2,11,572, మొత్తం బియ్యం - 1,42,150 ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు 21,103 ప్రభుత్వానికి అందజేశారు. ఆయా రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీలు త్వరితగతిన అందజేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. రైస్ మిల్లులకు రోజు వారీ లక్ష్యాలు నిర్ణయించి, వాటిపై సమీక్షించాలని పేర్కొన్నారు. పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ రైస్ మిల్స్ లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్నాయో గుర్తించాలని, నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. వారు సీఎంఆర్ ఎందుకు ఇవ్వడం లేదో తెలుసుకోవాలని, సరైన ప్రణాళిక రూపొందించి లక్ష్యం చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. లక్ష్యం పూర్తి చేయడంలో రైస్ మిల్లర్లకు ఉన్న ఇబ్బందులను పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంతలక్ష్మి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటీ సరఫరాలో ఆటంకాలు ఉండవద్దు

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...
## అగ్రహారం సమీపంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ పరిశీలన...





**అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సరఫరాలో ఆటంకాలు ఉండకుండా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. బుధవారం అగ్రహారం సమీపంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్, నీటి శుద్ధి, సరఫరా, ల్యాబ్ ను పరిశీలించారు. నీటిని శుద్ధి చేసే ప్రక్రియను క్షుణ్ణంగా కలెక్టర్ కు మిషన్ భగీరథ ఇంజనీర్లు వివరించారు. పంపింగ్ సామర్థ్యం, స్టోరేజి వంటి వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి ఉన్నందున ప్రతి ఇంటికి నల్ల నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోజు నీటిశుద్ధి కేంద్రాల నుండి నీరు సరఫరా జరిగేలా మిషన్ భగీరథ ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలన్నారు. రోజూ రెండు సార్లు జిల్లాలోని ఓహెచ్ఎస్ఆర్ లను మిషన్ భగీరథ గ్రిడ్ ఇంజనీర్ నింపాలన్నారు. నీటి నాణ్యతను ప్రతి రోజూ నాలుగు సార్లు పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఏఏ గ్రామాలకు త్రాగునీరు వెళ్లడం లేదు. పూర్తిగా తెలుసుకోవాలన్నారు. త్రాగునీరు వెళ్లని గ్రామాలకు మిషన్ భగీరథ నీరు వెళ్లేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ కార్యనిర్వాహక ఇంజనీరులు జానకి, శేఖర్ రెడ్డి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

## సిసి రోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి ప్రాధాన్యత
## మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి
## - మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి

**అక్షర విజేత గజ్వేల్ :**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, పేర్కొన్నారు.బుధవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి తో కలసి శ్రీగిరిపల్లిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ నిధులను మంజూరు చేస్తూండగా, సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి రూ 5 కోట్లు కేటాయి%శీ%చినట్లు చెప్పారు.

నియోజకవర్గంలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుండగా,ఇప్పటికే వివిధ శాఖలకు చెందిన పనుల ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించినట్లు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కెసిఆర్ ప్రభుత్వ పరంగా అన్ని సదుపాయాలు పొందుతున్నప్పటికీ ఇక్కడి ప్రజలను పట్టించుకోకపోవడం దురదృష్టకరమని నిలదీశారు. ఆయన హయాంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి ఫాంహౌజ్ వీడాల్సిన అవసరం ఉందని, పెండింగ్ పనులను ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెస్తే నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని తెలిపారు. మూడుసార్లు గెలిపించిన ఇక్కడి ప్రజల బాగోగులు దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ బయటకు వచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నేతలు కుమార్,చిమ్మి రెడ్డి, కరుణాకర్ రెడ్డి,యాదగిరి, వూడెం శ్రీనివాస్ రెడ్డి, సురేష్, దప్పు గణేష్, చేబర్తి వెంకటేష్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



